క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

గురజాల : మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ ఫణికుమార్ నాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్యలు పాల్గొంటారని ఎంపీటీసీలు అందరూ హాజరు కావాలన్నారు.

విద్యా వలంటీర్లకు వేతనాలు అందజేత



దాచేపల్లి : మండలంలోని పెదగార్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేస్తున్న విద్యా వలంటీర్లకు వేతనాలు చెల్లించినట్లు చెట్టినాడ్ సిమెంట్స్ హెచ్ఆర్ మేనేజర్ షేక్ అన్వర్ గురువారం తెలిపారు. హైస్కూల్‌లో పనిచేస్తున్న విద్యా వలంటీర్లకు రూ.1.98 లక్షల వేతనాల చెక్‌ను ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్. సీతారాములు చేతుల మీదుగా సర్పంచ్‌లు కటికాల వరలక్ష్మీ, పుష్పాల శివ, ప్రధానోపాధ్యాయుడు భూపతికి అందించామని, సీఎస్ఆర్ కార్యక్రమాలను గ్రామంలో మరింతగా విస్తరిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్పూరపు వెంకటకోటయ్య, ఫ్యాక్టరీ జీఎం ఆర్. లక్ష్మణ్, సీఎస్‌వో ఆర్‌వీఎస్ఎన్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి కొప్పుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



పిడుగురాళ్ల: పట్టణంలో వేంచేసియున్న శ్రీ సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేస్వామి 16వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే శ్రీ మహాగణపతి పూజ, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి మహాయజ్ఞం, తోరణ విధులు వంటి కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే ఆంజనేయస్వామికి పలు రకాల పండ్లతో ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై పూజలు నిర్వహించారు.

నేడు పంచ కలశ శోభయాత్ర....

పట్టణంలోని శ్రీ సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవ తిరునాళ్ల సందర్భంగా పంచ కలశ శోభయాత్ర కార్యక్రమం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి పట్టణంలోని శ్రీ వాసవీ అమ్మవారి దేవస్థానం ఈ శోభయాత్ర ప్రారంభమై పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకుని మహిళా భక్తులు కలిశాలతో మహాకుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు. అలాగే 28వ తేదీన స్వామివారి కల్యాణంతో పాటు రథోత్సవం నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణం సందర్భంగా కోటిలింగ మహా దైవక్షేత్ర పీఠాధిపతి, కారతధర్మ దేవ బిరుదాంకితులు శ్రీ శివస్వామి హాజరు కానున్నారని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఘనంగా వసంత పంచమి

మాచర్ల: పట్టణంలో వివిధ దేవాలయాల్లో గురువారం వసంత పంచమి పురస్కరించుకుని సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో సరస్వతి మాతకు, రోప్‌వే కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవికి పూజలు చేసి విద్యార్థులకు ప్రాధాన్యతను వివరించారు. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఆయా దేవాలయాలు, పాఠశాలలో ఉపాధ్యాయులు, అర్చకులు ఆశీస్సులు అందజేశారు.

సరస్వతీ అమ్మవారికి విశేష అలంకరణ



పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో వేంచేసియున్న నాగులగుడి దేవస్థానంలో శ్రీ మహాసరస్వతి అమ్మవారికి గురువారం పంచమి సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణలు దేవస్థాన కమిటీ సభ్యులు, పూజారులు ఏర్పాటు చేశారు.

మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకుందాం

- పట్టణ చరిత్రలో జాతీయ జెండా ఏర్పాటు చరిత్రాత్మకం
- ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



65 అడుగుల జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల : దేశచరిత్రలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌తోపాటు మహనీయుల సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆ స్ఫూర్తితో రిపబ్లిక్‌డే దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని, యువత, విద్యార్థులు మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం 74వ గణతంత్ర వేడుకల్లో భాగంగా పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నూతనంగా పురపాలక సంఘ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 65 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్‌లు గురుబ్రహ్మం, శ్రీను, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, బత్తుల ఏడుకొండలు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పోలా శ్రీను, సంతోష్, మాచర్ల చిన్న ఏసోబు, బత్తిన వేణు, గురవయ్య, తేరాల సిద్ధయ్య, శంకర్, ఎం.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లరూరల్‌లో..

పిడుగురాళ్లరూరల్: దేశంలోని ప్రతి పౌరుడు గణతంత్ర దినోత్సవాన్ని ఒక జాతీయపండుగగా జరుపుకుంటున్నారని ఎంపీడీఓ కాశయ్య అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శుభాష్ చంద్రబోస్, అంబేడ్కర్ వంటి మహానేతల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సాతులూరి బాబు, ఎంపీటీసీలు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయం, హైస్కూల్‌ల్లో, మండల పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కారెంపూడి: మండలంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. స్థానిక మదర్సాలో జరిగిన వేడుకల్లో సీఐ దార్ల జయకుమార్, ఎస్ఐ రామాంజనేయులు పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన మహాత్మాగాంధీ లాంటి మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సీఐ జయకుమార్ కోరారు. జెడ్పీటీసీ షేక్ షఫీ, మాజీ వైస్ ఎంపీపీ షేక్ అక్బర్, ఎంపీటీసీలు ఆరిఫ్, ఏసోబు, లింగయ్య పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇదిలా ఉంటే కారెంపూడి తహసీల్దార్ శ్రీనివాస్ కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ సేవా పత్రం అందుకోవడం విశేషం. అన్ని పంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలలో ఉత్సాహంగా గణతంత్ర దినోత్సవ వేడులు జరిగాయి.

దాచేపల్లి : గణతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, నగర పంచాయతీ కార్యాలయం, మైనింగ్ కార్యాలయంతో పాటుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, నడికుడి వ్యవసాయ మార్కెట్‌యార్డులో జాతీయ జెండాను అధికారులు ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ మీసాల దానియేలు, ఎంపీడీవో వై. మహాలక్ష్మి, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణవేణి ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ బ్రహ్మానాయుడు, చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, సీఐ షేక్ బిలాలుద్దీన్, ఎస్ఐలు దాసరి శివనాగరాజు, సంధ్యారాణి, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మగాంధీ, స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కోటయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజగోపాల్, తహసీల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో ప్రసాద్, పీహెచ్‌సీలో వైద్యాధికారి చక్రవర్తి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ కీర్తిని కొనియాడారు. విద్యార్థులు జాతీయ గేయాలను ఆలపించారు. కార్యక్రమాల్లో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గురజాల : నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకున్నారు. మహాత్ముల త్యాగాలు మరువలేనివని పదొవ అదనపు జిల్లా జడ్జి జి వెంకటేశ్వర్లు, సీనియర్ సివిల్ జడ్జి బి లీలా వెంకట శేషాద్రి, జూనియర్ సివిల్ జడ్జి కె మంజులతాలు సూచించారు. స్థానిక కోర్టు భవనాల నందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంగర హరిసత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బారెడ్డి నాగిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బండి వీరభద్రుడు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ కె అద్దెయ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మీసాల దానియేలు, పోలీస్ స్టేషన్ నందు సీఐ కె ప్రభాకర్, నగర పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఫణికుమార్ నాయక్, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సబ్ జైలు నందు జైలర్ సీహెచ్ వి.ఎస్ సుబ్బారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నగర పంచాయతి వైస్ చైర్ పర్సన్ మన్నెం కన్యాకుమారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ఎంఎస్ రాజులు ఆధ్వర్యంలో,విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం నందు రిటైర్డు ఉపాధ్యాయుడు సీహెచ్ వెంకటేశ్వర్లులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది గొప్ప వ్యక్తులు చేసిన త్యాగాల ఫలితమే మనం అనుభవించే స్వేచ్ఛ అని అన్నారు. అదే విధంగా గ్రామ వార్డు సచివాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

విజయపురిసౌత్‌లో...

74 గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయపురిసౌత్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వైఎస్ఎస్ చౌదరి, ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ చందు ఆంజనేయులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం ఎం ఆశాలతాబాయి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి అనిల్‌కుమార్‌రెడ్డి, ఫిల్టర్‌హౌస్‌లో డీఈ మురళీధర్, నాగార్జునకొండ మాన్యుమెంట్స్ కార్యాలయంలో కన్జర్వేషన్ అసిస్టెంట్ యు వెంకటయ్య, లాంచీస్టేషన్‌లో మేనేజర్ భైరవస్వామి, హరితా రిసార్ట్స్‌లో మేనేజర్ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేసి ఆనాటి త్యాగధనుల గురించి వివరించారు. ఏపీఆర్ డిగ్రీ కళాశాల, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్నీ ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

దుర్గి: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కొనియాడారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పిడుగురాళ్లలో...

పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. అలాగే పిడుగురాళ్ల మార్కెట్ యార్డు చైర్మన్ కామెర వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ ఎం. మధుసూదనరావు హాజరయ్యారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెచ్ఎం లింగాల ధనలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.వీ చక్రవర్తి, పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎం. మధుసూదనరావు, పట్టణంలో ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో మేనేజర్, మిలటరీ జవాన్‌లు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని 17 సచివాలయాల్లో ఆయా సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు జాతీయజెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు.

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలలోను, పాఠశాల్లోను 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి చాడేశ్వరి, రెంటచింతల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య, ఉప సర్పంచ్ ఏరువ ప్రమీల విజయ భాస్కర్‌రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి జెండాను ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యా

మాచర్ల రూరల్‌లో..

మాచర్ల రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ బూడిద మంగమ్మ నేతృత్వంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీపీ ఉపాధ్యక్షురాలు పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, ఈఓపీఆర్‌డి కోటేశ్వరరావు, ఎంఈఓ వేముల నాగయ్య, సర్పంచ్‌లు ఓరుగంటి చిన్న, గురవయ్య, సైదులు తదితరులున్నారు.

మాచర్ల రూరల్: వారి ఆశయాలను కొనసాగిద్దామని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహ్మారావు, మాజీ చైర్మన్ తురక కిషోర్, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, రాష్ట్ర డైరెక్టర్లు కామనబోయిన కోటయ్య, ఉప్పలపాటి జాని, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, దస్తగిరి, రామాంజిరెడ్డి పాల్గొన్నారు.



విజయపురిసౌత్ పోలీస్‌స్టేషన్‌లో గణతంత్ర వేడుకల్లో ఎస్ఐ , ఎన్ సీసీ విద్యార్థులు



ఎస్‌బీఐ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న బ్యాంక్ మేనేజర్, మిలటరీ జవానులు



తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీడీఓ ప్రసాద్, సిబ్బంది



ఎంపీడీఓ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



జాతీయ జండాకు వందనం చేస్తున్న సర్పంచ్ గొట్టం ప్రమీలగురవారెడ్డి



గాంధీ విగ్రహానికి పూలు చల్లి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ



మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బూడిద మంగమ్మ



మాచవరం పోలీస్‌స్టేషన్‌లో 74వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ కోటయ్య



ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ, సిబ్బంది



మదర్సాలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ జయకుమార్



దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు

ప్రతి సచివాలయ పరిధిలో సమస్యలను పరిష్కరిస్తాం

- ఇప్పటికే రూ 1.60 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: పట్టణంలోని అన్ని వార్డుల్లో నూతనంగా మౌలిక సదుపాయాల కోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలలో వచ్చిన సమస్యల పరిష్కారానికి రూ 1.60 కోట్లు కేటాయించి వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 15, 16 వార్డులలో రూ. 26 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీపీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి పీఆర్కే భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు నిర్వహించిన సచివాలయాల పరిధిలో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు చవ్వా బాలస్వామిరెడ్డి, ఎంఆర్ఎఫ్ రామాంజిరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాస్, చందు, చంద్రకుమార్, మాచర్ల చిన్న ఏసోబు, మందా సంతోష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, పార్టీ నాయకులు చుండూరు రోశయ్య, కొత్తమాసు బ్రహ్మారావు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న ఉద్యోగులు

గురజాల : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పలువురు ఉద్యోగులకు బెస్టు అవార్డును గురువారం అందుకున్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్‌రెడ్డి చేతుల మీదుగా 108 వాహనంనకు ఉత్తమ డ్రైవర్‌గా గురజాలకు చెందిన సీహెచ్ శ్రీనుకు, ఉత్తమ ఏఈఈగా గురజాలకు చెందిన షేక్ మస్తాన్‌వలిలు అందుకున్నారు.

రెంటచింతల: మండలంలో పీఆర్‌ఏఈగా విధులు నిర్వహిస్తున్న పాశం శ్రీనివాసరెడ్డి, ఏపీ ట్రాన్స్‌కో ఏఈగా పనిచేస్తున్న మస్తాన్‌వలి, మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బోయపాటి బ్రహ్మారెడ్డి, పశర్లపాడు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దుర్గి శ్రీకాంత్ అందించిన సేవలను గుర్తించి 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అధికారులగా అవార్డు పురస్కారాలను ఎంపికై య్యారు. గురువారం పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేటలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదగా జిల్లా ఉత్తమ అధికారులుగా అవార్డు పురస్కారాలను అందుకున్నారు. మండల ప్రజలకు వారు అందించిన మెరుగైన సేవలకు గుర్తింపుగా ఉత్తమ అధికారులుగా అవార్డులు ప్రకటించారు. అవార్డు గ్రహీతలను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నల్ల నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చాడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది అభినందించారు.

జిల్లా ఉత్తమ ఏఈగా పాశం

వెల్దుర్తి: వెల్దుర్తి, రెంటచింతల మండలాల్లో పంచాయతీ రాజ్ ఏఈగా పనిచేస్తున్న పాశం శ్రీనివాసరెడ్డికి జిల్లా ఉత్తమ ఏఈగా ఎంపిక అవడం సంతోషకరమని మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య, జెడ్పీటీసీ రూప్లిబాలునాయక్‌లు అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నర్సరావుపేటలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఉత్తమ ఎఈ పాశం శ్రీనివాసరెడ్డిని అభినందించారు.